ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

శనివారం 18, జూలై 2026 www.prajajyothinews.com పేజీలు :10


# ఒంటరి మహిళా రైతులకు ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక ప్రోత్సాహకం

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి ప్రతినిధి, జూలై – 17 ప్రజాజ్యోతి; ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఒంటరి మహిళా రైతులకు ఆయిల్ పామ్ సాగు పై ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరాతో పాటు




# నీట్-2026లో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

## 19 మందికి 500కు పైగా మార్కులు.




కరీంనగర్ బ్యూరో, జూలై 17 (ప్రజాజ్యోతి): నీట్-2026 ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థలు మరోసారి అత్యుత్తమ ఫలితాలు సాధించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశాయని సంస్థ చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. పట్టుదలతో చేసిన కృషికి విజయం తప్పకుండా దక్కుతుందని అల్ఫోర్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చి నిరూపించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఫలితాల్లో డి. రిత్విక్ 647 మార్కులతో అత్యున్నత స్కోరు సాధించగా, సిద్ధాంత్ చతుర్వేది 564, సయ్యద్ మలాజుద్దీన్ 557, వసుల శ్రుత్విక 551, గులామ్ మహమ్మద్ హుస్సేన్ 548, బత్తుల అభిజ్ఞ 541, లింగంపల్లి అనంత్ సాయి 540, నార్ల శ్రీహిత 538, శ్రేయాంశ్ ద్వివేది 537, కొండ్ల అక్షిత 522, బొమ్మవరపు రుత్విక్ 515, జక్కుల శ్రీవైత్రి 512, టి. హర్షిత 509, సిద్ధం సాత్విక 508, ఎ. సత్య బ్రాహ్మిణి 507, బి. అక్షర 505, నిదా 502, గుజేటి రిషిత 501, జఫ్రా మాజీద్ 501 మార్కులు సాధించి సంస్థకు ప్రతిష్ఠ తీసుకొచ్చారు. అల్ఫోర్స్ నిర్వహిస్తున్న ఇూజూ=ూ-30 ప్రత్యేక నీట్ కోచింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఈ విజయాలు సాధ్యమయ్యాయని డా. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషమని, సుమారు 100 మంది విద్యార్థులు దేశంలోని వివిధ

# పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి

- అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు అంగన్వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ తనిఖీ



# రూ. 3 కోట్లతో బందంపల్లి మినీ ట్యాంక్ బండ్..

పెద్దపల్లి జూలై 17 ప్రజాజ్యోతి;పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బందంపల్లి వద్ద ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3 కోట్లతో నిర్మించబోయే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్,



# అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభమైన టైపు రైటింగ్ పరీక్షలు...



**సిరిసిల్ల టౌన్ జూలై17(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర టెక్నికల్ బోర్డు నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. ప్రభాకరాచారి, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ బోర్డు ద్వారా ప్రతి ఆరు నెలలకు టైప్ రైటింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం, శనివారం పరీక్షలు జరుగుతాయని, ఇంగ్లీష్, తెలుగు లోయర్ గ్రేడ్ 4 బ్యాచులు, ఇంగ్లీష్, తెలుగు హయ్యర్ గ్రేడ్ 4 బ్యాచులు, జూనియర్ లోయర్ గ్రేడ్ కూడా 4 బ్యాచులు ఉంటాయన్నారు. పరీక్షలకు హాజరై విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. టైప్ రైటింగ్ నేర్చుకోవడం వలన ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా, ఉపాధి పొందడానికి ఎన్నో మార్గాలు ఉంటాయని, ప్రభుత్వానికి సంబంధించిన లెటర్ ఫార్మేట్లు, ప్రైవేటు లెటర్ ఫార్మేట్లు, వ్యాపార లెఖలు, బ్యాంకింగ్ కు సంబంధించిన స్టేట్మెంట్లు, డెబిట్, క్రెడిట్ నోట్స్ లాంటివి నేర్చుకొని ఉద్యోగం వచ్చాక డైరెక్ట్ కంప్యూటర్ పైన గం టలో చేసే వర్క్ ను టైప్ నేర్చుకున్న వారు 15నిముషాలలో పూర్తి చేయవచ్చుని తెలిపారు. మా ఇన్స్టిట్యూట్ ద్వారా జిల్లాలోని అన్ని కార్యాలయాలలో ఉద్యోగాలు పొందినవారు ఉన్నారని, 34సంవత్సరాలనుండి వేలాది మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు.

# రూ. 3 కోట్లతో బందంపల్లి మినీ ట్యాంక్ బండ్..

- తీగల వంతెన కూడా నిర్మిస్తాం..
- నాణ్యతతో కూడిన నిర్మాణం చేపట్టాలి..
- పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం..
- చెరువు కట్ట అభివృద్ధికి అదనంగా నిధులు తీసుకొస్తాం..
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి జూలై17 ప్రజాజ్యోతి;** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బందంపల్లి వద్ద ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3 కోట్లతో నిర్మించబోయే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు రూ. 3 కోట్ల నిధులతో బంధంపల్లి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ పనులు పరిశీలించిన సమయంలో చెరువు కట్ట వద్ద మరింత సుందరంగా ఉండేందుకు తీగల వంతెన కూడా నిర్మాణం చేపడతామని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించడం జరిగిందని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులను నాణ్యతగా చేపట్టాలని నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని గుత్తేదారునికి సూచించడం జరిగిందని పెద్దపల్లి ప్రజలకు రానున్న రోజుల్లోనే మినీ ట్యాంక్ బండ్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మరియు స్థానిక కౌన్సిలర్, సంబంధిత అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళా రైతులకు ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక ప్రోత్సాహకం

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై – 17 ప్రజాజ్యోతి;** ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఒంటరి మహిళా రైతులకు ఆయిల్ పామ్ సాగు పై ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరాతో పాటు అంతర పంటల సాగు, తోట నిర్వహణ కోసం నాలుగు సంవత్సరాల పాటు ప్రభుత్వం రాయితీలు అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ పంట ద్వారా రైతులు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో పట్టా భూమి కలిగి ఆయిల్ పామ్ సాగు చేయదలచిన ఒంటరి మహిళా రైతులకు ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అందించే నాలుగు సంవత్సరాల రాయితీలతో పాటు, రైతుకు అయ్యే అదనపు వ్యయాన్ని జిల్లా కలెక్టర్ ఆధీనంలోని నిధుల ద్వారా ప్రత్యేక రాయితీగా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించడం, రైతులను ప్రత్యామ్నాయ లాభదాయక పంటల వైపు ప్రోత్సహించడం, అలాగే ఒంటరి మహిళలను ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ ప్రత్యేక ప్రోత్సాహకాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ఒంటరి మహిళా రైతులు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ సాగు చేపట్టి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను పొందాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సమీప ఉద్యాన శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.

## మత్తడిపోచమ్మకు, పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్, పుల్కం. రాజు



**వేములవాడ, జులై, 17: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణాములోని మత్తడి పోచమ్మ బోనాలకు హా జరయ్యి మొక్కులుతీర్చుకున్న మున్సిపల్, చైర్మన్, పుల్కం. రాజు, వైస్ చైర్మన్, నరాల. శేఖర్, మాజీ వైస్ చైర్మన్, ప్రతాప. రామకృష్ణ కౌన్సిలర్లు బోనాల శివ, కొండ. శేఖర్, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య హాజరు అయినారు. ఆలయ చైర్మన్ కూరగాయల కొమురయ్య మున్సిపల్ చైర్మన్ కు వైస్ చైర్మన్ కు మాజీ వైస్ చైర్మన్ కు కౌన్సిలర్ కు రాష్ట్ర అధ్యక్షులు ఘనంగా సన్మానించి సత్కరించారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి విరాళం



**చొప్పదండి, జూలై 17 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణం లో శివకేశవ ఆలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి ప్రముఖ సామాజికవేత్త తూడి లచ్చన్న రు. 10,000 విరాళంగా అందించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ట్రస్టు బోర్డు మెంబర్ లు పిట్టల రాజు, పిట్టల సత్యం, పిట్టల లక్ష్మయ్య, చుంచు నర్సయ్య, పిట్టల చంద్రయ్య, పిట్టల కనుకయ్య, పిట్టల శ్రీనివాస్, పిట్టల కొమురయ్య, పిట్టల కనకరాజు, పిట్టల లాలూప్రసాద్, పిట్టల నరేష్, మావురపు మహేష్, కళ్యాణపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గీతా విద్యాలయంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**చొప్పదండి, జూలై 17(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుంచి ర్యాలీగా వెళ్లి స్థానిక పోచమ్మ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అత్యంత ముఖ్యమైన పండుగలలో బోనాలు ఒకటి అని భక్తిశ్రద్ధలతో ఎంతగానో ఆనందంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గీతా విద్యాలయంలో ఘనంగా పోచమ్మ బోనాలు




**చొప్పదండి, జూలై 17(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుంచి ర్యాలీగా వెళ్లి స్థానిక పోచమ్మ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు అత్యంత ముఖ్యమైన పండుగలలో బోనాలు ఒకటి అని భక్తిశ్రద్ధలతో ఎంతగానో ఆనందంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి

**– అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి**
**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు అంగన్వాడీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -17 ప్రజాజ్యోతి)** అంగన్వాడి కేంద్రాల పరిధిలోని పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడులోని అంగన్వాడి కేంద్రంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని కోడిగుడ్లు, బాలామృతం, పిల్లల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. రోజూ ఎందరు పిల్లలు వస్తున్నారు? వారికి ఆట పాటల ద్వారా బోధన పై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోడిగుడ్లు, పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. పిల్లలు ప్రతి రోజూ కేంద్రానికి వచ్చేలా చూడాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఆటపాటల ద్వారా పిల్లలకు సులభంగా బోధన చేయాలని పేర్కొన్నారు.

# పొన్నాల పల్లెలో నూతన గ్రామపంచాయతీ ప్రారంభించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**– కేంద్ర నిధులతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది**



**గంభీరావుపేట జూలై 17 (ప్రజా జ్యోతి);** గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ గత పన్నెండేళ్లలో రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇయ్యడం లేదని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనాలు, రైతు భరోసా కేంద్రాలు, స్మశానవాటికలుసహా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనేనని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా తెలంగాణలోని గ్రామాల్లో దాదాపు రూ. 40 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. రూ.వేల కోట్లతో రోడ్లు నిర్మించినట్లు వివరించారు. సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గంభీరావుపేట మండలంలోని పొన్నాలపల్లిలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) కింద కేంద్రం 20 లక్షలు, స్పెషల్ డెవలెప్ మెంట్ ఫండ్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 5లక్షలల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మహేష్, పాలకవర్గ సభ్యులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, మండల అధ్యక్షుడు కోడె రమేష్, స్థానిక బీజేపీ నాయకులు, అధికారులతో కలిసి నూతన పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు, బీజేపీ కార్యకర్తలు బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాలపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణమే కాదు, గ్రామాల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే ప్రియతమ ప్రధాని మోదీ ప్రభుత్వం ఇస్తున్న నిధులవల్లేనని మీకు తెలుసా? కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా ఎన్ని నిధులు కేటాయించిందో చెప్పగలదా? లేదు. ఎందుకంటే నయాపైసా ఇయ్యలేదు. మీ గ్రామంలో వేసిన సీసీ రోడ్లు, చెరువు పూడికతీత, అంగన్వాడీ భవనం, శ్మశానవాటిక, తాగునీటి పైప్‌లైన్, రోడ్లు... వీటన్నింటికీ పైసలిచ్చింది మోదీ ప్రభుత్వమే,లక్షలాది పేద కుటుంబాలకు ఉపాధి కల్పించినం. ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా దాదాపు 5 వేల కోట్ల రూపాయలతో గ్రామీణ రహదారులను నిర్మించినం. సీఆర్ఐఎఫ్ ద్వారా దాదాపు 6 వేల కోట్లతో గ్రామాలు, మండలాలు, పట్టణాల మీదుగా రోడ్లు నిర్మిస్తున్నం. జల్ జీవన్ మిషన్ ద్వారా దాదాపు 10 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రతి ఇంటికి నల్లా ద్వారా తాగునీరు అందిస్తున్నం. ఇవి గాకుండా మరెన్నో పథకాల ద్వారా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి ప్రజలకు సౌకర్యాలను కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగు పర్చేందుకు క్రుషి చేస్తున్నం. అని అన్నారు. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం బాగుపడుతుందని నమ్మి గ్రామాలకు పెద్ద ఎత్తున మోదీ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుతున్నా అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీధర్ బాబు, డి.ఎస్.పి నాగేంద్ర చారి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, సీఐ వెంకటేష్, ఎస్సైలు సిహెచ్ శ్రీకాంత్, దయానంద్, రాహుల్ రెడ్డి లతోపాటు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు వార్డు సభ్యులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో రైతుల హరిగోసలు

**– కాలం కలిసిరాకపోయే – కరెంట్ కష్టాలు తప్పకపోయే**
**– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్**

**ఇల్లంతకుంట జూలై 17 (ప్రజజ్యోతి)**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్లు,నియామకాలు,అభివృద్ధికై విద్యార్థుల బలిదానలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రైతు గోసాలు తప్పకపోయే అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్ తెలిపారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన రైతుల కష్టాలు తీరకపోగా రైతులను అలుసుగా తీసుకొని రాజకీయ ప్రలోభాలకు గురి చేస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం,ఇది రైతు ప్రభుత్వం అని చెప్పుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తీరు ఏ మాత్రం మారలేదు. దొర గడిల తెంచేసి రైతులకు పొలంలో నీళ్ళు లేకుండా గండీలు కొడుతున్నారు. ఓ పక్కన కాలం కలిసిరాక వర్షాలు రాక పొలాలలో నీళ్ళ చుక్క కరువైంది మరో పక్కన కరెంట్ లేక రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారని ఆవేదన చెందరు. మండల కేంద్రంలో సాయంత్రం వెళ్ళిన కరెంట్ రాత్రి, తెల్లవారుజామున వస్తుందేమో అని ఆశతో పరుగులు తీస్తున్నారు తీరా వెళ్ళి చూస్తే నీళ్ళ చుక్కరాక బోరు బావిలను చూస్తూ కన్నీళ్ళు పెడుతున్నారన్నారు. రాత్రి రావాల్సిన కరెంట్ ప్రొద్దున 6 గంటలకు వస్తుంది. సాయత్రం లోపు కరెంట్ కొరతతో బోరు మోటార్లు దెబ్బతింటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. కాలం లేకపోతే ఎవరు ఏమి చేయలేము కనీసం కరెంట్ ఐన సమయానికి ఇస్తే రైతులకు కనీసం తినే తిండికైన పొలం దున్నుకొని పంట వేసుకుంటాడు. మన దగ్గరలో ఉన్న అన్నపూర్ణ చెరువులో నీళ్ళు నింపి సాగు భూమి రైతులను ఆదుకోవాలని రైతుల పక్షాన ప్రభుత్వానికి




పత్రిక ప్రకటన ద్వారా విన్నమించుకున్నారు. రైతుల పక్షాన సీపీఐ ఎల్లవేళల అండగా ఉంటూనే రైతు సమస్యపై పోరాటానికి ముందుంటుందని ప్రభుత్వానికి హెచ్చరించరు. ఎప్పటికైనా రైతులకు కరెంట్ కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక

**– మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**
**–ఆది శ్రీనివాస్ సహకారంతో**
**మారనున్న పట్టణ రూపురేఖలు: చైర్మన్**
**–వేములవాడలో వైభవంగా మత్తడి పోచమ్మ, బద్ది పోచమ్మల బోనాలు**
**–భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాల సమర్పణ..**
**–మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వేడుకలు**



**వేములవాడ,జులై,17:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని తూర్పువాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ మత్తడి పోచమ్మ -- శ్రీ బద్ది పోచమ్మ అమ్మవార్ల బోనాల పండుగను శుక్రవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాస సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ సాగిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పలువురు కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రజాప్రతినిధుల కు వేద ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు . అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, విశిష్ట జీవన విధానానికి ఆషాఢ మాస బోనాల పండుగ ఒక ప్రతీక అని కొనియాడారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏటా ఈ ఉత్సవాలను అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రానున్న మరికొద్ది రోజుల్లో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై అవగాహన కార్యక్రమం



**ముస్తాబాద్, జూలై 17 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2026లో భాగంగా ఓటర్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ, ఓటర్లు తమ పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలను ఓటరు జాబితాలో పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు చేసుకోవాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని, ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని, తమ కుటుంబ సభ్యుల వివరాలను సరిచూసుకుని అవసరమైన దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీనివాస్ గౌడ్, జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, వార్డు సభ్యులు శీలం పద్మ వెంకటేష్, గొండయ్య, యువ నాయకుడు యాదగిరి, పల్లె సత్యం గౌడ్, దొరగోళ్ల బాలయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బీఎల్ఓలు ముస్తాబాద్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# యూట్యూబర్‌పై చర్యలు తీసుకోవాలి

**--ఔట్‌సోర్సింగ్ పేషెంట్ కేర్ సిబ్బంది డిమాండ్**




**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 17 ప్రజాజ్యోతి ;** తమపై యూట్యూబర్ శ్రీకాంత్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, డబ్బులు డిమాండ్ చేసి బెదిరింపులకు పాల్పడిన శ్రీకాంత్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఔట్‌సోర్సింగ్ పేషెంట్ కేర్ సిబ్బంది డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల మయూర బార్ అండ్ రెస్టారెంట్‌లో మద్యం సేవిస్తున్న సమయంలో యూట్యూబర్ సుమన్, తన టీవీ ప్రతినిధులతో కలిసి అక్కడికి వచ్చి తమ అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు చిత్రీకరించారని ఆరోపించారు. అనంతరం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఇవ్వకపోతే సోషల్ మీడియాలో వీడియోలు, పోస్టులు ప్రచారం చేస్తామని బెదిరించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ, ఘటన జరిగిన రోజు తాము విధుల్లో లేమని వివరించినా తమ మాటను పట్టించుకోకుండా అసభ్య పదజాలంతో దుర్భాషలాడారని పేర్కొన్నారు. ఈ క్రమంలో సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు రబ్బాని టీ స్టాల్ వద్ద చర్చకు పిలిచామని తెలిపారు. అయితే అక్కడ మాటామాటా పెరిగి వాగ్వాదం చోటుచేసుకుందని, ఈ సందర్భంగా శ్రీకాంత్ తమ సహోద్యోగి శ్రీకాంత్‌ను కులం పేరుతో దూషించడంతో తోపులాట జరిగినట్లు వెల్లడించారు. డబ్బులు డిమాండ్ చేయడం, బెదిరింపులకు పాల్పడడం, కులం పేరుతో అవమానించడం వంటి చర్యలకు బాధ్యులైన యూట్యూబర్ శ్రీకాంత్‌పై సంబంధిత యాజమాన్యం, అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జక్కుల రాకేష్, జంగా కుమార్, ముక్కెర రాజేందర్, కుమార్ యాదవ్, ఎల్పుల అనిల్, కందుల అఖిల్, కొండి సతీష్, పెడిపల్లి సాయిరాం, శేఖర్, క్యాతం శివ, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనిని ప్రారంభించిన సర్పంచ్ తుల మనోహర్రావు.



కాల్వ శ్రీరాంపూర్ జూలై 17 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని . మొట్లపల్లి గ్రామంలో. సిసి రోడ్డు పనిని సర్పంచ్ తుల మనోహర్రావు శుక్రవారం రోజున ప్రారంభించారు. రోడ్డు వెడల్పు కు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామ సెక్రెటరీ. మహేందర్ రెడ్డి. ఉప సర్పంచ్ బొమ్మెళ్ళ సుమలత. వార్డు సభ్యులు సముద్రాల వసంత. అనుముల రమేష్. బెజ్జాల సంపత్ .దొమ్మటి పోచాలు, గాదర్ల శారద. బెజ్జాల మానస . తదితరులు పాల్గొన్నారు.

## సాక్షిత సారీ వేడుకలో పాల్గొన్న పింగిలి రమేష్



**వీణవంక, జులై 17(ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కోర్కల్ జంగంపల్లి గ్రామంలో పుదరి అనిల్--గీత మౌనిక దంపతుల కుమార్తె సాక్షిత సారీ ఫంక్షన్ వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్ హాజరై సాక్షితను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో యువ నాయకులు జేకే, అఖిల్, జోడు కుమారస్వామి, విష్ణు రఘువరన్, కుమార్, బుచ్చన్న వెంకటస్వామి తదితరులు పాల్గొని సాక్షితకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భూమిపై పెట్టుబడి మీ భావితరాలకు భవిష్యత్తు

**– తనుశ్రీ సిఎండి ఎలుక సంతోష్**



**తిమ్మాపూర్,జూలై 17 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తనుశ్రీ ఆఫీసులో ఏర్పాటుచేసిన సమావేశంలో తనుశ్రీ సీఎండీ ఎలుక సంతోష్ కుమార్ మాట్లాడుతూ భూమిపై పెట్టుబడి మీ భావితరాలకు మంచి పునాదిని ఏర్పాటు చేసుకోవడం లాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తనుశ్రీ డెవలపర్స్ సిఎండి ఎలుక సంతోష్, మేనేజర్లు జ్యోతి, శోభ,హిమజ,మంజుల, పద్మ,రఘుపతి,నరేష్, సంతోష్ నాయక్,శ్రీనివాస్,అంజయ్య, కొంపెల్లి శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్‌లైన్ పనుల్లో వేగం..ప్రజాభిప్రాయానికే ప్రాధాన్యం

-గ్రామసభల నిర్వహణకు ఆదేశం
- ప్రజలకు ఇబ్బందుల్లేకుండా రోడ్డు నిర్మాణం
- కలెక్టర్ చిత్రా మిశ్రా



**చిగురుమామిడి జులై 17, ప్రజా జ్యోతి** కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఫోర్‌లైన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. చిగురుమామిడి మండలం,ముల్కనూరు గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫోర్‌లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్-1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కడైనా నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందా, ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే గ్రామసభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి, అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని, భూసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు, జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల,తహసీల్దార్ కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్, ఏఈ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

# అసిస్టెంట్ కుక్/హెల్పర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**ధర్మారం,జూలై 17(ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో అసిస్టెంట్ కుక్/హెల్పర్ పోస్టును పూర్తిస్థాయి కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు మండల విద్యాధికారి పి. ప్రభాకర్ తెలిపారు. ఈ పోస్టుకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి జూలై 18 నుంచి జూలై 20, 2026 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ధర్మారం మండలానికి చెందిన,7వ తరగతి ఉత్తీర్ణత సాధించిన, 25 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన దీజ-గా కులానికి చెందిన మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వివరించారు. అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,నివాస ధ్రువీకరణ పత్రం,7వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ జతచేసి,తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం కేర్‌టేకర్/వార్డెన్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులను సమర్పించాలని మండల విద్యాధికారి సూచించారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభమైన టైపు రైటింగ్ పరీక్షలు



**రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జూలై17 (ప్రజాజ్యోతి)**రాజన్నసిరిసిల్ల జిల్లాలోని అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర టెక్నికల్ బోర్డు నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. ప్రభాకరాచారి, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ బోర్డు ద్వారా ప్రతి ఆరు నెలలకు టైప్ రైటింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శుక్రవారం, శనివారం పరీక్షలు జరుగుతాయని, ఇంగ్లీష్, తెలుగు లోయర్ గ్రేడ్ 4 బ్యాచులు, ఇంగ్లీష్, తెలుగు హయ్యర్ గ్రేడ్ 4 బ్యాచులు, జూనియర్ లోయర్ గ్రేడ్ కూడా 4 బ్యాచులు ఉంటాయన్నారు. పరీక్షలకు హాజరైె విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. టైప్ రైటింగ్ నేర్చుకోవడం వలన ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా, ఉపాధి పొందడానికి ఎన్నో మార్గాలు ఉంటాయని, ప్రభుత్వానికి సంబంధించిన లెటర్ ఫార్మేట్లు, ప్రైవేటు లెటర్ ఫార్మేట్లు, వ్యాపార లేఖలు, బ్యాంకింగ్ కు సంబంధించిన స్టేట్మెంట్లు, డెబిట్, క్రెడిట్ నోట్స్ లాంటివి నేర్చుకొని ఉద్యోగం వచ్చాక డైరెక్ట్ కంప్యూటర్ పైన గంటలో చేసే వర్క్ ను టైప్ నేర్చుకున్న వారు 15నిముషాలలో పూర్తి చేయవచ్చని తెలిపారు. మా ఇన్స్టిట్యూట్ ద్వారా జిల్లాలోని అన్ని కార్యాలయాలలో ఉద్యోగాలు పొందినవారు ఉన్నారని, 34సంవత్సరాలనుండి వేలాది మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు.

# మురికికాలువ శుభ్రం చేయాలి.



**కోనరావుపేట:జూలై.17(ప్రజాజ్యోతి)** కొనరావు పేట మండలం కనగర్తి గ్రామం లోని మూడో వార్డులో మురికికాలువలోచెత్తా చెదారాన్ని తొలగించకపోవడంతో కాలనీ వాసులు ఆందోళనచేశారు.. గ్రామంలోని మూడో వార్డులో ఉన్న మురికికాలువలోచెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయన్నారు. నీరు నిల్వఉండడంతో దుర్గంధం వ్యాపిస్తోందన్నారు. స్థానిక పాలకులకు తెలిపినావారిను ంచి. సరైన రీతిలో‘స్పందన రావడంలేదన్నారు. మురికికాలువనుశు భ్రపరిచి దుర్వాసన రాకుండా చూడాలని కాలనీవాసులు కొల్లూరి వికాస్, పోగుల లచ్చిరెడ్డి, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, ఎల్లె రవీందర్రెడ్డితదితరులు కోరుతున్నారు..

# మామిడిపల్లిలో ఇసుక రీచ్‌ను అడ్డుకున్న రైతులు, గ్రామస్తులు



**కోనరావుపేట, జూలై .17(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఇసుక రీచ్‌ను రైతులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామానికి తాగునీరు అందించే బావి సమీపంలో, అలాగే వ్యవసాయ పొలాల వద్ద అధికంగా ఇసుక తవ్వకాలు చేపడుతుండటంతో భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులకు నీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పర్మిషన్ ఒక దగ్గర ఇస్తే, ఇంకో దగ్గర తీస్తున్నారని ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

## విద్యుత్ శాఖ ఏఈగా బాధ్యతలు స్వీకరించిన మునీందర్ రెడ్డి



**ధర్మారం,జూలై 17(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మ ండల విద్యుత్ శాఖ అసిసె ంట్ ఇంజనీర్ (ఏఈ)గా మునీందర్ రెడ్డి శుక్రవారం బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర ్భంగా విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు .బాధ్యతలు స్వీకరించిన అనంతరం మునీందర్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తానన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం తమ ప్రాధాన్యత అని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని,విద్యుత్ లైన్లు, స్తంభాల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. మండల పరిధిలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుప రచడంతో పాటు, లోపాలు తలెత్తిన వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# సిరిసిల్ల జిల్లా అభివృద్ధి పట్టని కేంద్ర మంత్రి బండి సంజయ్

## –సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం డి అబ్బాస్

**కొమర్రావుపేట, జూలై.17(ప్రజాజ్యోతి)**విద్వేష వ్యాఖ్యలు, రెచ్చగొట్టే ప్రకటనలు తప్ప సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి కేంద్ర మంత్రిగా బండి సంజయ్ చేసిందేమీ లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం డి అబ్బాస్, విమర్శించారు. వర్షాభావ పరిస్థితి తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జిల్లాలో అప్పర్ మానేరు, మల్కపేట రిజర్వాయర్లు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందే పరిస్థితి లేదని అన్నారు. సాగునీరు కోసం రైతులు బోర్ బావుల పైనే ఆధారపడి ఉన్నారని, కరెంట్ సరఫరా సక్రమంగా లేక బోర్ బావుల కింద వేసిన పంటలు కూడా ఎండీ పోతున్నాయని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మూడు ముక్కలాట ఆడుతూ రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రజల తాగునీటి, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోబోతున్నదో అఖిల పక్షం సమావేశం నిర్వహించి వివరించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేత కార్మికులకు వర్కర్ టు ఓనర్ పేరుతో నిర్మించిన షేడ్స్ ను కేటాయించి మిషన్లు ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. నిర్మించి వృథాగా పడి ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ళను వెంటనే అర్హులైన పేదలకు కేటాయించాలని, లేని యెడల పేదలను సమీకరించి డబుల్ బెడ్రూం లోకి పంపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ముశం రమేష్, కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల,కొడం రమణ, అన్న దాస్ గణేష్, సూరం పద్మ, గురుజాల శ్రీధర్, మల్లారం ప్రశాంత్,ఎర్రవెల్లి నాగరాజు, ఎలిగేటి రాజశేఖర్, రామంచ అశోక్, గాంతుల మహేష్, దాసరి రూప, ఆడెపు రజిత, గిరి బాబు, గీసా బిక్షపతి, శ్రీరామ్ సదానందం, గడప మాధవి, నరేందర్, ప్రభాకర్, రాజా ఎల్లయ్య, మాసం సురేష్,కడారి శివ, సాట్ల భూమయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం

## – న్యాయవాదులకు శాలువాలతో ఘన సన్మానం




**ధర్మారం,జూలై 17(ప్రజా జ్యోతి న్యూస్):**అంతర్జాతీయ న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా ధర్మారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులు, క్లబ్ చార్టర్ సభ్యులు లయన్ బోట్ల లక్ష్మీనర్సయ్య, లయన్ గడ్డం లింగారెడ్డిలను శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ధర్మారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ చింతపండు నర్సింగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సేవలను కొనియాడుతూ శాలువాలు కప్పి,పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. సమాజంలో న్యాయవాదులు న్యాయ పరిరక్ష ణతో పాటు ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మైక్రో క్యాబినెట్ సభ్యులు లయన్ సామ ఎల్లారెడ్డి,తన్నీరు రాజేందర్,ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఇప్ప మల్లేష్, క్లబ్ కార్యదర్శి కట్ట రమేష్, కోశాధికారి కడారి కుమార్,నాడెం శ్రీనివాస్,భూతగడ్డ రవి, సానా చంద్రమౌళి తదితరులు పాల్గొని

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థినుల ఎంపిక

**ధర్మారం,జూలై 17 (ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై పాఠశాలకు మరోసారి గుర్తింపు తీసుకొచ్చారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎన్. సంధ్య,ఎస్. రితిక, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఏ. హర్షిని జిల్లా స్థాయిలో నిర్వహించిన మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ పరుగు పందెం పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 18న మెదక్ జిల్లా ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఈ విద్యార్థినులు పాల్గొననున్నారని ఆయన వెల్లడించారు. విద్యార్థినుల ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు బైకనీ కొమురయ్య,మేకల సంజీవరావు,ఉపాధ్యాయ



బృందం,విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# సర్పంచ్ సంగ రంజిత్ కుమార్ చేతుల మీదుగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం



**ధర్మారం, జూలై17(ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండలం బొట్లవనపర్తి గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాలకు చెందిన జెవిస్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంగ రంజిత్ కుమార్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు,వైద్యుల సలహాలు,నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. శిబిరంలో పాల్గొన్న వైద్య బృందం గ్రామస్తులకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలను గుర్తించి అవసరమైన వారికి ఉచిత శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేయడంతో పాటు తదుపరి వైద్య సేవలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాహుల్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన జెవిస్ ఆప్టికల్స్ వైద్య బృందానికి గ్రామ సర్పంచ్ సంగ రంజిత్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి గ్రామ ప్రజలకు మరింత సేవ అందించాలని కోరారు.

# కొత్తపల్లిలో భూ రీ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్

**తిమ్మాపూర్, జులై 17 ( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో భూ రీ సర్వే పనులను కలెక్టర్ చిత్రామిశ్రా శుక్రవారం పరిశీలించారు. ఇప్పటివరకు జరిగిన సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని పొరపాట్లు లేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా రీ సర్వే నిర్వహిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల సరిహద్దుల్లో లైసెన్సుడ్ సర్వేయర్లు,మండల సర్వేయర్లు రీ సర్వే చేస్తారని, జిల్లాలో 70 గ్రామాల్లో మొదటి విడత రీసర్వే నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించగా 7గ్రామాల్లో రీసర్వే కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.



అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ తోపాటు పరిశీలనలో పాల్గొన్నారు.

## గురువుగారి జన్మదిన సందర్భంగా అన్నపూర్ణ ఫౌండేషన్‌కు నిత్యావసర వస్తువుల విరాళం

**ముస్తాబాద్, జూలై 17 ( ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని అమ్మ అన్నపూర్ణ ఫౌండేషన్కు గురువుగారు శ్రీ గంటెల వెంకటరమణ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ చిట్నేని మాధవి--వెంకటేశ్వరరావు--విద్యాసాగర్ రావు కుటుంబ సభ్యులు నిత్యావసర సరుకులు, కూరగాయలు, బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు గురువుగారు శ్రీ గంటెల వెంకటరమణ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వారికి ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గూడెం గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు, ఉప సర్పంచ్ భవిత--నవీన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, అన్నపూర్ణ ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి, బొప్ప విజయ, స్వరూప, శంకరావు, బొప్ప పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడెం గ్రామ ప్రజల తరఫున శ్రీ చిట్నేని మాధవి, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# నీట్-2026లో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

## -19 మందికి 500కు పైగా మార్కులు..










కరీంనగర్ బ్యూరో,జూలై 17 (ప్రజాజ్యోతి): నీట్-2026 ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థలు మరోసారి అత్యుత్తమ ఫలితాలు సాధించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేశాయని సంస్థ చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. పట్టుదలతో చేసిన కృషికి విజయం తప్పకుండా దక్కుతుందని అల్ఫోర్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చి నిరూపించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఫలితాల్లో డి. రిత్విక్ 647 మార్కులతో అత్యున్నత స్కోరు సాధించగా, సిద్ధాంత్ చతుర్వేది 564, సయ్యద్ మలాజుద్దీన్ 557, వసుల శ్రుత్విక 551, గులామ్ మహమ్మద్ హుస్సేన్ 548, బత్తుల అభిజ్ఞ 541, లింగంపల్లి అనంత్ సాయి 540, నార్ల శ్రీహిత 538, శ్రేయాంశ్ ద్వివేది 537, కొండ్ల అక్షిత 522, బొమ్మవరపు రుత్విక్ 515, జక్కుల శ్రీవైత్రి 512, టి. హర్షిత 509, సిద్ధం సాత్విక 508, ఎ. సత్య బ్రాహ్మిణి 507, బి. అక్షర 505, నిదా 502, గుంజేటి రిషిత 501, జహ్రా మాజీద్ 501 మార్కులు సాధించి సంస్థకు ప్రతిష్ఠ తీసుకొచ్చారు. అల్ఫోర్స్ నిర్వహిస్తున్న ఋజుఋజా-30 ప్రత్యేక నీట్ కోచింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఈ విజయాలు సాధ్యమయ్యాయని డా. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషమని, సుమారు 100 మంది విద్యార్థులు దేశంలోని వివిధ ప్రతిష్ఠాత్మక మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. పటిష్టమైన ప్రణాళిక, నాణ్యమైన బోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంఠిత దీక్ష, పట్టుదల, కృషివల్లే ఈ ఘన విజయం సాధ్యమైందన్నారు. తక్కువ మంది విద్యార్థులతో అధిక సంఖ్యలో మెడికల్ సీట్లు సాధించడం అల్ఫోర్స్ ప్రత్యేకతకు నిదర్శనమని పేర్కొన్నారు. నీట్‌తో పాటు ఐఐటీ ప్రవేశ పరీక్షల్లోనూ విద్యార్థులను విజయపథంలో నడిపిస్తున్న విద్యాసంస్థగా అల్ఫోర్స్ నిలుస్తోందని, ఇప్పటివరకు ప్రకటించిన అన్ని ప్రధాన ఫలితాల్లో ముందంజలో కొనసాగుతోందని తెలిపారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ , భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను మెడికల్, ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు సాధించేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి విజయానికి కృషి చేసిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని డా. వి. నరేందర్ రెడ్డి అభినందించారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

## - ఎస్సీ వేణుమాధవ్.... సబ్ స్టేషన్ తనిఖీ....



ఎల్లారెడ్డిపేట జూలై 17 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని సబ్ స్టేషన్ ఏపీఎం ట్రాన్స్ఫర్ట్ కేంద్రాన్ని అక్క పెల్లి సబ్ స్టేషన్ ఎంపీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్ తనిఖీ చేశారు. రైతులు పంట పొలాలకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు . ఆయన వెంట డి ఈ అంజయ్య ఏ ఈ రాకేష్ రెడ్డి లైన్మెన్ ఇన్స్ట్రక్టర్ రమేష్ లో ఉన్నారు.

# సింగిల్ విండో చైర్మన్లుగా ఎంపిక

సుల్తానాబాద్ జూలై 17 (ప్రజా జ్యోతి) మండలంలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సింగిల్ విండో) చైర్మన్ పదవులకు నాయకుల ఎంపిక ఖరారైనట్లు సమాచారం. గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్‌గా కల్లేపల్లి జానీ, కనుకుల సింగిల్ విండో చైర్మన్‌గా చిలుక సతీష్, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్‌గా గౌరవెల్లి మురళీధర్ రావు, సుద్దాల సింగిల్ విండో చైర్మన్‌గా అన్నాడి భాస్కర్ రెడ్డి పేర్లు ఖరారయ్యాయి. వీరి నియామకాలకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు నేడు వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దండి..

## - కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్ బ్యూరో,జూలై 17( ప్రజాజ్యోతి ) ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్ది, కరీంనగర్ జిల్లాకు విద్యారంగంలో రాష్ట్రస్థాయి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు)లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖపై ఎంఈఓలు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళు ,, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, కోఆర్డినేటర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. విద్యాశాఖలో వినూత్న, విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలిచేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలను నిత్యం తనిఖీ చేస్తూ బోధన, హాజరు, మౌలిక వసతులు, విద్యార్థుల నమోదు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పాఠ్యపుస్తకాల పంపిణీ యూనిఫాంలో పంపిన పై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి శ్రీనివాసు ఉమారాణి శ్రీనివాసు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# అన్నదాత . ఫెర్టిలైజర్ షాపు. ఆకస్మిక తనిఖీ.

## - విజిలెన్స్ డిఎస్పి సీతారెడ్డి



కాల్వ శ్రీరాంపూర్ జూలై 17 ( ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల . అన్నదాత ఫెర్టిలైజర్ షాపును. సీజన్ విజిలెన్స్ ఎంక్వైరీ లో భాగంగా. శుక్రవారం రోజున విజిలెన్స్ డిఎస్పి సీతారెడ్డి పలువురు అధికారులతో కలిసి. ఆకస్మిక తనిఖీ చేశారు . ఈపాస్ మిషన్. మొబైల్ ఆఫ్ . రిజిస్టర్ లను పరిశీలించారు . ఈయన వెంట సిఐ అనిల్. తహసిల్దార్ దినేష్ రెడ్డి . ఏవో సంధ్య తదితరులు ఉన్నారు..

## నీట్‌లో ప్రతిభ చాటిన సర్పంచ్ కూతురు

### – అభినందించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత




**కొడిమ్యాల, జూలై 17,(ప్రజాజ్యోతి):** మండలం తుర్కషినగర్ గ్రామ సర్పంచ్ సాధియా హుస్సేన్ కుమార్తె అనిఫా జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్ష (నీట్)లో 486వ ఆల్ ఇండియా ర్యాంకు సాధించి ప్రతిభ చాటింది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఈ ఘనత సాధించిన అనిఫాను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి అభినందించారు.

## వరి సాగు తగ్గించండి.. ప్రత్యామ్నాయ పంటలు వేయండి

### – మండల వ్యవసాయాధికారి జ్యోతి



**కొడిమ్యాల,జూలై 17,(ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి జ్యోతి సూచించారు. శుక్రవారం మండలంలోని చెప్యాల గ్రామంలో ఏఈఓలతో కలిసి పత్తి, కంది, వరి పంటలను పరిశీలించారు. పత్తి, కంది పంటలు తేమ ఒత్తిడికి గురవుతున్నందున 2 శాతం యూరియా, 1 శాతం పొటాషియం నైట్రేట్ లేదా 19:19:19, 13:0:45 ఎరువులను ఆకులపై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. దీనివల్ల మొక్కలు పోషకాలను త్వరగా గ్రహించి దిగుబడి నష్టాన్ని కొంత మేర తగ్గించుకోవచ్చన్నారు. భూగర్భ జలాలు తగ్గుతున్నందున బోర్లు, చెరువులపై ఆధారపడే వరి సాగును పరిమితం చేసి జొన్న, పెసలు, మినుములు, కంది, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.

## సర్పరాజ్ పల్లి ప్రాథమిక పాఠశాలలో పుస్తకాల పంపిణీ



(కోరుట్ల రూరల్ ,ప్రజా జ్యోతి, జూలై 17) కోరుట్ల మండలంలోని సర్పరాజ్ పల్లి ప్రాథమిక పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నత్తి రాజ్ కుమార్ విద్య విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం వేస్తుందని తల్లిదండ్రులు తప్పకుండా పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ఆయన కోరారు తన కూతుర్ని సైతం ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాను ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండారి భూమేష్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు సంతోష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ బ్యాంక్ సేవలకు ఏడాది పూర్తి

**చిగురుమామిడి, జూలై17: ప్రజా జ్యోతి** చిగురుమామిడి మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, మండలంలోని అన్ని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే మహిళలు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో జరిగే శుభకార్యాలు, వివాహాలు, ఇతర వేడుకల్లో ప్లాస్టిక్ పాత్రలకు బదులుగా గ్రామ సమాఖ్యల స్టీల్ బ్యాంక్ ద్వారా అందుబాటులో ఉన్న స్టీల్ పాత్రలను వినియోగించాలని



కోరారు. అలాగే ప్రతి గ్రామంలోని హోటళ్లలో ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో స్టీల్ గ్లాసులను మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు."ప్లాస్టిక్ వద్దు -- పర్యావరణమే ముద్దు", "ప్లాస్టిక్ వద్దు -- స్టీల్ వస్తువులే ముద్దు" అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, ఉపసర్పంచ్ లక్ష్మిరాజు యాదవ్, కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్, మండల సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి, బాలకృష్ణ చారి, టి-సెర్ప్ ఏపీఎం మండల రజిత, మండల సమాఖ్య అధ్యక్షురాలు గందే రజిత, కార్యదర్శి కోనేటి స్వప్న, సీసీలు, గ్రామ వీవోఏలు, స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికే భూ రీ సర్వే,

### – తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ ,



**ఎండపల్లి, జులై 17, ప్రజా జ్యోతి** దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి భూ రీ సర్వే ఉపయోగపడుతుందని మండల తహశీల్ధార్ఎడ్ల అనిల్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో భూ రీ ,సర్వే కార్యక్రమంపై శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సదస్సుకు మండల తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ హాజరై మాట్లాడారు భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక భూ సమస్యలను, పరిష్కరించే దిశగా, భూ రికార్డులను ఆధునికికరించి , డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకురావడానికి, రీ సర్వే ఉపయోగపడుతుం దని,ప్రభుత్వ భూములతో పాటు పట్టా భూములు గ్రామ పరిధిలోని అన్ని భూములను సమగ్రంగా సర్వే చేపడతామని ఈ ప్రక్రియతో భూముల సరిహద్దులు స్పష్టంగా నమోదై భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గుతాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అన్వేష్ ,రెవెన్యూ సిబ్బంది , గ్రామ సర్పంచ్ బెడ్డల ప్రవీణ్,పంచాయతీ కార్యదర్శి విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారిని మౌనిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ వివాదాలు కోర్టులోనే పరిష్కరించుకోవాలి

### – ఎస్సై నరేష్ కుమార్




**కొడిమ్యాల,జూలై 17,(ప్రజాజ్యోతి):** వ్యవసాయ భూములు, గట్టు పంచాయతీల విషయంలో రైతులు గొడవలకు దిగకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని ఎస్సై నరేశ్‌కుమార్ సూచించారు. ఇటీవల మండలంలోని ఓ గ్రామంలో వ్యవసాయ పొలం గట్టు వివాదంపై ఇరువర్గాల మధ్య వాగ్వాదం, ఘర్షణ చోటుచేసుకోవడంతో ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం భవిష్యత్తులో శాంతిభద్రతలకు భంగం కలగకుండా మండల తహసీల్దార్--ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట బైండ్ ఓవర్ చేసినట్లు పేర్కొన్నారు. భూ వివాదాలు, గట్టు పంచాయతీలను పోలీస్ స్టేషన్‌లో కాకుండా న్యాయస్థానం ద్వారా పరిష్కరించుకోవాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.